
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
గురువారం
26-12-2024
పేజీలు 4
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


## బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్

### ఆయనతో పాటు సోదరి రమాకుమారి, తొమ్మిదిమంది డైరెక్టర్లు కూడా..

### -కండువా కప్పి.. పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి



(సూర్య ప్రతినిధి- విశాఖపట్నం)

విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ బుధవారం బీజేపీలో చేరారు. రాజమండ్రిలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి ఆయనకు కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆడారితో పాటు విశాఖ డెయిరీకి చెందిన తొమ్మిది మంది డైరెక్టర్లు, యలమంచిలి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ పి.రమా కుమారి కూడా బీజేపీలో చేరారు. ఆడారి ఆనంద్‌కు రమాకుమారి స్వయానా సోదరి. బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ డైరెక్టర్లలో శరగడం వరాహ వెంకట శంకర్రావు, శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య, దాడి పవన్ కుమార్, ఆరంగి రమణబాబు, చిటికెల రాజ కుమారి, రెడ్డి రామకృష్ణ, సుందరపు ఈశ్వర్, పరదేశి గంగాధర్ ఉన్నారు. వీరంతా ఉత్తరాంధ్రలో మంచి పట్టున్న నాయకులే. ప్రధాని నరేంద్రమోదీ అభివృద్ధి పట్ల ఆకర్షితుడినై బీజేపీలో చేరామని, దేశం, రాష్ట్రం అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆడారి ఆనంద్ కుమార్ వెల్లడించారు. మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ 2047 కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని చెప్పారు. తనకు సహకరించిన బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, ఎంపీ సీఎం రమేష్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, బీజేపీ విశాఖ అధ్యక్షులు మేడపాటి రవీంద్రకి ఆడారి ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ, సేవా తత్పరులైన ఆడారి తులసీరావు కుటుంబం బీజేపీలో చేరడం కొండంత అండన్నారు. మోదీ నాయకత్వాన్ని బలపరిచేవారితో కలిసి సాగుతామని.. ఆడారి చేరిక సందర్భంగా ఆమె స్పష్టంచేశారు.



## 8న అనకాపల్లి జిల్లాకు ప్రధాని మోదీ రాక

### రూ.85 వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం

అనకాపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్



ప్రధాని మోదీ అనకాపల్లి జిల్లాకు రానున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటనలో జనవరి 8న ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారని తెలిపారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారు అయ్యింది. అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్. టీ.పీ.సీ, ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. వాస్తవానికి నవంబరులోనే ప్రధాని వీటికి శంకుస్థాపన చేస్తారని అంతా భావించారు. అందుకు నవంబర్ 29న ప్రధాని మోదీ పర్యటనను ఫిక్స్ చేశారు. విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో లక్ష మందితో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేశారు. కానీ తుఫాన్ కారణంగా వాయిదా వేశారు. ఇప్పుడు తాజాగా జనవరి 8న ప్రధాని మోదీ అనకాపల్లి జిల్లా పర్యటన ఖాయమైంది. అధికారికంగా తొలిసారి ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారిక కార్యక్రమాల్లో ప్రధాని మోడీ పాల్గొనడం ఇదే తొలిసారి అవుతుంది. ఎంపీ సీఎం రమేష్ ఆధ్వర్యంలో ప్రధాని పర్యటనను విజయవంతం చేయడానికి కూటమి నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నామని ఎంపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## అంబరాన్నంటిన క్రిస్మస్ వేడుకలు

### యేసు నామస్మరణతో మార్మోగిన చర్చిలు -శాంతాక్లాజ్ వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు -పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనలు.. విశ్వాసకులకు ఆశీస్సులు

విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్ర జిల్లాలో గురువారం క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల్లో చర్చిలు వెలిగిపోతున్నాయి. ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనల





తో చర్చిలు కిటకిట లాడాయి. చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలతో ఆకట్టుకున్నారు. అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు ప్రారంభించారు. ఏసు జన్మవృత్తాంతాన్ని తెలిపేలా భారీ సెట్టింగులతో మిగతా 2లో

## సింహగిరికి పోటెత్తిన భక్తులు

### ఎటు చూసినా భక్తజన సందోహమే

సింహాచలం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

సింహాచలం శ్రీ వరహా లక్ష్మి నృసింహ స్వామి ఆలయం బుధవారం భక్తులతో కిక్కిరిసి పోయింది. సెలవు దినం కావడం ఆపై దశమి పర్వదినం సందర్భంగా భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. తెల్లవారు జాము నుంచి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. వీరందరికీ స్వామి దర్శన భాగ్యం కల్పించేందుకు ఆలయ అధికారులు సిబ్బంది విశేషంగా కృషి చేశారు. ధనుర్మాసము సందర్భంగా తెల్లవారుజామున గోదాదేవి అమ్మవారికి తిరుప్పావై సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత నిరంతరా యంగా భక్తులకు సింహాద్రి నాధుడు దర్శనం కల్పించారు. సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న వారిలో గత ఈఓ సింగాల శ్రీనివాస్ మూర్తి, మిగతా 2లో

## 567 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

### పార్వతీపురం- మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్

పార్వతీపురం, డిసెంబరు 25, మేజర్‌న్యూస్



జిల్లాలో 567 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మిగిలిన రెవిన్యూ గ్రామాల్లో సైతం పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ సమస్యలతో పాటు ప్రభుత్వం అందజేస్తున్న సేవలను కూడా ఉచితంగా అందజేయవచ్చని ఆయన చెప్పారు. వీటిపట్ల రెవెన్యూ అధికారులు దృష్టి సారించి ప్రజలకు వివరించి వారికి అవసరమైన ధృవపత్రాలు వెంటనే జారీ చేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు పార్వతీపురం డివిజన్లో 244, పాలకొండ డివిజన్లో 323 రెవిన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించడం జరిగిందని ఆయన చెప్పారు. గ్రామ సభలలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వాటికి వెంటనే రసీదుని జారీ చేయాలని చెప్పారు. ఆన్‌లైన్ మాడ్యూల్‌లో అన్ని ఫిర్యాదులను నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. క్షేత్ర సందర్శనతో సహా ప్రతి ఫిర్యాదును సమగ్ర విచారణను నిర్వహించి, ఫిర్యాదులను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. తహాశీల్దార్ నేతృత్వంలోని బృందం విచారణకు వెళ్లే షెడ్యూలు ముందుగా తెలియజేయాలని ఆయన అన్నారు. గ్రామంలో రీ-సర్వే చేసి ఉంటే, కొత్తగా తయారు చేసిన ఆర్ఓఆర్‌ను గ్రామంలో చదివి, అభ్యంతరాలు ఏవైనా ఉంటే పరిశీలించాలని ఆయన పేర్కొన్నారు. కోర్టు కేసులను, ముఖ్యంగా హైకోర్టు కేసులను గుర్తించడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, వ్యాజ్యం ఉన్న ప్రజానీకం తమ సమస్యలను తహసీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారికి పరిష్కారానికి అభ్యర్థించవచ్చని ఆయన అన్నారు.

## క్రైస్తవులకు కూటమి ప్రభుత్వంలో సముచిత స్థానం : ఎమ్మెల్యే పల్లా

### గాజువాక యునైటెడ్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ప్రారంభించిన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా



గాజువాక, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి శిరోధార్యం అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు అన్నారు. కొత్త గాజువాక, బీసీ రోడ్‌లోని యునైటెడ్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు సంఘం అధ్యక్షుడు పుచ్చా విజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. పల్లా ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో క్రైస్తవులకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. జెరూసలేం వెళ్లే భక్తుల కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు క్రైస్తవులకు అన్ని విధాలా తగిన ప్రాధాన్యతను కల్పిస్తున్నారని చెప్పారు. అనంతరం సంఘ సభ్యులు ఎమ్మెల్యే పల్లాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మనోహర్, కోశాధికారి ఎబ్బె మోసెస్, ఉపాధ్యక్షుడు ఆనందరావు, వైడి సుధాకర్, పెంటారావు, టీడీపీ సీనియర్ నాయకుడు సుమన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వాల్తేరు డివిజన్, రైల్వే జోన్ అంశాలపై ఢిల్లీలో సీఎం చంద్రబాబు చర్చలు

### పాల్గొన్న ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, ఇతర ఎంపీలు కలిసి బుధవారం కేంద్ర రైల్వే, ఐటీ/ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖల అంశాలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి చర్చించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం వాల్తేరు డివిజన్ అంశం, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుపై చర్చించడమే కాకుండా, కొత్త రైళ్ల ప్రవేశపెట్టడం, రైల్వే కనెక్టివిటీని మెరుగుపరచడం, మౌలిక వసతుల ప్రాజెక్టులపై చర్చించారు. ఇక ఐటీ రంగానికి సంబంధించి, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడానికి మిగతా 2లో



## సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సమన్వయకర్త

### క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించిన జేసీ, జీవీఎంసీ కమిషనర్, నేవీ కమోడర్



విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

వచ్చే నెల 4న విశాఖపట్టణం ఆర్.కె.బీచ్ వేదికగా జరిగే నావికాదళ విన్యాసాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్యక్రమాల నిర్వహణ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ పరిశీలించారు. బుధవారం నగరానికి వచ్చిన ఆయన విశ్వప్రియ ఫంక్షన్ హాలు, ఆర్కే బీచ్‌కు అభిముఖంగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన వేదికను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, నేవీ కమోడర్ హ్యాపీ మోహన్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. నాలుగో తేదీ సాయంత్రం కార్యక్రమం జరగనున్న సందర్భంగా ముఖ్యమంత్రి సభాస్థలికి మిగతా 2లో

# మహిళల ఆర్థిక బలోపేతానికి ఎస్‌హెచ్‌జి మేళా దోహదం

### 5 రోజులు పాటు, 100 స్టాళ్లతో మేళా -అందరూ సద్వినియోగం చేసుకోవాలి : రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు



విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

ఎస్.హెచ్.జి. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్.హెచ్.జి.మేళాను నిర్వహిస్తున్నాయని, విశాఖపట్నంలో స్వయం సహాయక సంఘ సభ్యులచే తయారు చేయబడిన వస్తు,వస్త్ర, ఆహార ఉత్పత్తులు 100 స్టాళ్ల ఏర్పాటుతో ఐదు రోజులు పాటు సంజ ఉత్సవ్ - అప్నో కా ఉత్సవ్ పేరున జీవీఎంసీ, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2024 ఎస్.హెచ్.జి.మేళను సందర్శించి ప్రజలందరూ మహిళల ఆర్థిక బలోపేతానికి సహకరించాలని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. బుధవారం ఆయన విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, పలువురు కార్పొరేటర్లతో కలిసి విశాఖ నగరంలో గల ఎ.ఎస్ .రాజా కాలేజీ మైదానంలో 2024 ఎస్ హెచ్..జి.మేళాను ప్రారంభించారు. ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను అందరితో కలిసి తిలకించారు. ఎస్‌హెచ్‌జి మహిళలతో కలిసి ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన తర్వాత విశాఖ నగరంలో వేల సంఖ్యలో ఎస్ హెచ్.జి మహిళా మణులను చూస్తే చాలా ఆనందం కలుగుతుందన్నారు. పార్లమెంట్లో మహిళల అభ్యున్నతికి, వారికి కల్పించవలసిన రిజర్వేషన్ కొరకు తను గళం విప్పానన్నారు. మహిళలు ఇంటి వరకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలో, ఉత్పత్తుల తయారీలో సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం కావాలని, అందుకు ఇటువంటి ఎస్‌హెచ్‌జి మేళాలు ఎంతో దోహదపడతాయన్నారు.



మహిళల అభ్యున్నతికి నాకు కేటాయించిన పది కోట్ల ఎంపీ నిధులను వినియోగిస్తానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలు వినియోగించుకునేలా కృషి చేస్తూ, తద్వారా ఎస్.హెచ్.జి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మిగతా 2లో

## అంబరాన్నంటిన క్రిస్మస్ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి)

చర్చిలు కళకళలాడాయి. ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి విశ్వాసులకు ఆశీస్సులు అందజేశారు. విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, అల్లూరి జిల్లాల పరిధిలో వున్న వివిధ చర్చిల్లో సందడి వాతావరణం కనిపించింది. ముఖ్యంగా విశాఖలోని చర్చిలో క్రైస్తవులు భారీ ఎత్తున వచ్చి ప్రార్ధనలు చేసి ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మహిళల ఆర్థిక బలోపేతానికి ఎస్‌హెచ్‌జి మేళా దోహదం

(మొదటి పేజీ తరువాయి)

సౌజన్యంతో కేవలం ఎస్ఎస్‌జి మహిళల అభ్యున్నతికి వ్యాపార పరంగా వారిని అభివృద్ధిపరిచేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 2024 ఎస్‌హెచ్‌జి మేళాను ఒక ఉత్సవంలా మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవీఎంసీ), ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో విశాఖ నగరంలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులచే స్వయంగా తయారుచేసిన వస్తు, వస్త్ర, ఆహార, ఇతర ఉత్పత్తులను ఒకే చోటకు చేర్చి ప్రజలకు 100 స్టాళ్లతో ప్రదర్శిస్తూ అమ్మకం కొరకు ఉంచేలా 2024 ఎస్‌హెచ్‌జి మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. ఐదు రోజులపాటు డిసెంబర్ 25 నుండి 29 వరకు నిర్వహిస్తున్న ఈ మేళాను ప్రజలందరూ వినియోగించు కోవాలని కమిషనర్ అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేలా ఎస్‌హెచ్‌జి ప్రొఫైల్ యాప్‌లో నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. తద్వారా మహిళలు- ప్రజలకు అమ్మకాలకు, కొనుగోలుకు వ్యాపారం అనుసంధానంగా ఉండేలా ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ కామర్స్ (ఓ ఎన్ డి సి) వేదికను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియకు మెప్మా, జీవీఎంసీ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈఓఎన్‌డిసి ద్వారా కొనుగోలుదారులకు ఎక్కువ వస్తువులు తక్కువ రేట్లకు లభించేలా అమ్మకం దారులకు లాభదాయకంగా ఉండేటట్లుగా ఈఓఎన్‌డిసి వేదిక ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజల వినియోగించుకునేలా ఎస్ ఎస్ జి మహిళలు నిరంతర కృషి చేయాలని కమిషనర్‌కి సూచించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావుకు, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకు, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్‌కు, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌కు యుసిడి పథసంచాలకులు పీఎం సత్యవేణి ఎస్.హెచ్.జి మహిళలుచే తయారుచేసిన జ్ఞాపికలను అందించి సత్కరించారు. అనంతరం అద్భుతంగా ఏర్పాటు చేసిన ఈ మేళాను, అధిక సంఖ్యలో ఎస్ హెచ్ జి మహిళలను బలోపేతం చేసినందుకుగాను అందరూ కలిసి యుసీడీ పథసంచాలకులు పీఎం సత్యవేణి, యుసిడి అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్లు గొలగాని మంగ వేణి, గేదెల లావణ్య ,బిపిన్ కుమార్ జైన్, యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.లక్ష్మి, కే .కనకమాలక్ష్మి, ఏపీడీలు, తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరికి పోటెత్తిన భక్తులు

(మొదటి పేజీ తరువాయి)

సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానశ్రయము సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తదితరులు ఉన్నారు. వీరంతా స్వామిని పూజించి సేవించుకున్నారు.

## వాల్తేరు డివిజన్, రైల్వే జోన్ అంశాలపై ..

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన ఐటీ విధానాలు, విశాఖను డీప్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో అగ్రగామిగా మలిచేందుకు అవసరమైన వ్యూహాలను ముఖ్యమంత్రి, మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చించారు. ఈ చర్చలు విశాఖపట్నం మరియు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సరికొత్త ఒరవడి ని సృష్టిస్తాయి అని, రాష్ట్రం మొత్తం ఐటీ, మౌలిక వసతులు, రవాణా రంగాల్లో కొత్త ఒరవడికి దోహదపడతాయని ఎంపీ శ్రీభరత్ తెలియజేశారు.

## సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సమన్వయకర్త

(మొదటి పేజీ తరువాయి)

చేరుకునే దగ్గర నుంచి తిరుగుపయనమయ్యే వరకు సంబంధిత షెడ్యూల్ వివరాలను వెల్లడిస్తూ ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం ఎయిర్ పోర్టు నుంచి ఎన్.సి.బి.కి అక్కడ నుంచి ఆర్.కె. బీచ్ వద్దకు చేరుకుంటారని, అక్కడ జరిగే నావికాదళ విన్యాసాలను వీక్షిస్తారని, అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడతారని పేర్కొన్నారు. తర్వాత నేవీ హౌస్ వద్ద జరిగే హై టీలో భాగస్వామ్యమవుతారని దాని ప్రకారం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అధికారులంతా సమన్వయంతో వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను, జిల్లా అధికార యంత్రాంగం నుంచి చేపట్టే చర్యలను జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, నేవీ కమోడర్ సమన్వయకర్తకు వివరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో టీడీపీ సభ్యత్వ రిఫరల్‌లో 'లోతుగెడ్డ'కు ద్వితీయ స్థానం

### జిల్లా, నియోజకవర్గం స్థాయిలో మొదటి స్థానం



కొత్తూరు, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ రిఫరల్‌లో నియోజకవర్గం దేశం నేత, మండల పరిషత్ నాయకులు లోతుగెడ్డ తులసీవర ప్రసాదరావు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లా నియోజకవర్గం స్థాయి రిఫరల్‌లో ప్రథమ స్థానం సాధించారు. కేంద్ర పార్టీ కార్యలయం విడుదల చేసిన విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. గ్రామస్థాయిలో తెలుగు దేశం పార్టీ భాగస్వామ్య పార్టీల తో చేపట్టిన అభివృద్ధి కార్య క్రమాలను గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ప్రజలకు వివరించి సభ్యత్వం తీసుకొంటే ఎటువంటి ప్రయోజనాలు కలుగునో కార్యకర్తలు నాయకులకు చైతన్య పరచి సభ్యత్వ నమోదు రిఫరల్ లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం గమనార్హం. మండల తెలుగుదేశం పార్టీలో అంతర్గత కుమ్ములాట లను అధిగమించి సభ్యత్వ రిఫరల్ లో రాష్ట స్థాయి ర్యాంక్ సాధించారు.శాసన సభ సార్వత్రిక ఎన్నికలు ముందు పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం నుండి పదకొండు మంది ఎంపిటిసిలు, నియోజకవర్గం పరిధినుండి అత్యధిక మంది సర్పంచ్‌లతో వైసీపీ నుండి అప్పట్లో ప్రస్తుత రాష్ట్ర మంత్రి అచ్చంనాయుడు, మామిడి గోవింద రావు, సమక్షంలో తెలుగు దేశం చేరి ఎమ్మెల్యే గోవిందరావు విజయానికి ముఖ్య భూమిక పోషించారు. మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు కలమట మోహనరావు కు ముఖ్య అనుచరుడు ఉంటూ కొత్తూరు మండల రాజకీయాల్లో ముఖ్య నేతగా తులసీ వర ప్రసాదరావు అప్పట్లో కొనసాగారు,ఆతర్వాత ఆయన వీడిపోయి కలమట వెంకటరమణ రమణ తో కొనసాగుతూ తర్వాత చోటు చేసుకొన్న రాజకీయ పరిణామాలతోరమణ తో విడిపోయి ,స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారు. సభ్యత్వాల నమోదు గడువు డిశంబర్ 31 తో ముగియ నున్నది.

## సభ్యత్వ నమోదులో ప్రజాస్పందన అమోగం..

### - కార్యకర్తలకు ఆత్మగౌరవం టిడిపి తోనే సాధ్యం.



నరసన్నపేట డిసెంబర్ 25 మేజర్‌న్యూస్ :

నరసన్నపేట పట్టణంలో, పురుషోత్తనగర్ కాలని, రాజీవ్ నగర్ కాలనిలో, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, మాజీ వార్డు సభ్యులు గునుపురు రామలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహించడం జరిగింది. టిడిపి సభ్యత్వ నమోదు కోసం ప్రజల్లో అనూహ్యస్పందన ఉందని, సభ్యత్వ నమోదు పై ప్రజాస్పందన దీనికి నిదర్శనమని టిడిపి నాయకులు అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు లభించే భరోసా, గౌరవం పట్ల ప్రజలలో అత్యంత ఆదరణ నెలకొందని, సభ్యత్వం కోసం పెద్ద ఎత్తున ఆసక్తి వ్యక్తపరుస్తూ స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటున్నారని, చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నాయకత్వంపై ప్రజా విశ్వాసం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వెల్లువిరుస్తుందని ఈ సందర్భంగా వీరు వ్యాఖ్యానించారు. క్రమశిక్షణ గల టిడిపి పార్టీకి కార్యకర్తలు కొండంత అండగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారని, పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు దీనికి నిదర్శనమని తెలుగు యువత సభ్యులు రావాడ గణపతి రావు అన్నారు. ఈకార్యక్రమంలో కాలని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 100పైగా సభ్యత్వలు నమోదు చేసూకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో తెలుగు యువత సభ్యులు రావాడ గణపతిరావు, మాజీ ఎంపీటీసీ షేక్ మదీనా, వార్డ్ సభ్యులు గోలివి రామారావు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



అరకులోయ, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:

శాంతి సందేశాన్నిచ్చిన ఏసుక్రీస్తు జన్మదినాన్ని అరకులోయ మండలంలో బుధవారం పండుగగా జరుపుకున్నారు. దైవ జనులు క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహించారు. కరుణామయుడు జన్మదినం సందర్భంగా ముస్తాబైన చర్చిల్లో సోదరీ, సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బాల యేసు రాకను స్వాగతిస్తూ మంగళవారం అర్ధరాత్రి చర్చిలలో ప్రార్ధనలు చేశారు.పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి క్రైస్తవ సోదరులు క్రీస్తు జన్మదిన గీతాలు, క్రీస్తు ఆరాధన కీర్తనలు ఆలపించారు. అదే రోజు రాత్రి నుంచే ఏసుక్రీస్తు జయంతి, జాగరణ, దివ్య పూజలు నిర్వహించిన క్రైస్తవులు క్రిస్మస్ రోజు నిరుపేదలకు అన్నదానం, వస్త్ర దానం చేశారు. క్రిస్మస్ ట్రీలు, స్టార్లు, బెలూన్లు, విద్యుత్ దీపాల ముద్దుగులిపే అలంకరణలతో ముస్తాబైన చర్చిలు మంగళ వారం అర్ధ రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు దైవజనులతో కిటకిటలాడాయి. మండలంలోని పురాతన చర్చిలతో పాటు ఇతర అన్నీ ప్రార్ధన మందిరాలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబై నూతన శోభను సంతరించుకున్నాయి. అందంగా అలంకరించిన ఈ చర్చిలన్నింటిలో క్రీస్తు జననం ముఖ్య ఘట్టాలను తెలిపే బొమ్మలు, శాంతా క్లాజ్‌ల వేషధారణలో ముస్తాబు చేసిన విధానం అందరినీ ఆకట్టుకున్నాయి. సుదీర్ఘ చరిత్ర కలిగిన సుంకరమెట్ట రాల్ స్మిత్ బాప్టిస్ట్ చర్చిలో, పరిశుద్ధ మేరీ లూథరన్ ప్రార్ధన మందిరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ చర్చిలో లూథరన్ మిషన్ డైరెక్టర్ బిఈ. సంజీవ్ కుమార్ నాయకత్వంలో ప్రత్యేక ప్రార్ధనలు,ప్రేమ విందు ఏర్పాటయ్యాయి. పాస్టర్లు జీసు చరణ్, సదానందం, సుశాంత్, మోహన్, దాసుబాబు, జీవన్, సామ్సన్, కుమార్, సంఘం పెద్దలు భూపతి లెనిన్ రాజు,శాంతి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 నుంచి అరకుకు ప్రత్యేక రైలు

శృంగవరపుకోట,డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

అరకు పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తూర్పు కోస్తా రైల్వే విశాఖ నుంచి ప్రత్యేక రైలు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 19వ తేదీ వరకు ప్రతి శని, ఆదివారాల్లో ఉదయం 8.30 గంటలకు విశాఖలో బయలు దేరి ఉదయం 11.45 గంటలకు అరకు చేరుకోనున్నట్లు తెలిపారు. తిరుగు ప్రయాణంలో అదే రోజుల్లో మధ్యాహ్నం 2 గంటలకు బయలు దేరి సాయంత్రం 6 గంటలకు విశాఖ చేరుకోనున్నట్లు పేర్కొన్నారు. ఒక సెకెండ్ ఏసీ, ఒక థర్డ్ ఏసీ, 10 స్లీపర్ క్లాస్, 4 సాధారణ రెండో తరగతి, 2 సాధారణ కమ్ లగేజీ బోగీలతో ఈ రైలు సింహాచలం, కొత్తవలస, ఎస్.కోట, బొర్రా గుహలు మీదుగా రాకపోకలు సాగించనున్నట్లు తెలిపారు. పర్యాటకులు గమనించి ఈ రైలు సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## పర్యాటక అభివృద్ధికి తీర్మానాలు

శృంగవరపుకోట,డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ బోర్డ్ సమావేశంలో రాష్ట్రంలోని పర్యాటక అభివృద్ధికి పలు తీర్మానాలు చేసినట్టు టూరిజం బోర్డ్ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ అమరావతిలో ఏపీటీడీసీ రాష్ట్ర చైర్మన్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బోర్డు మీటింగ్ సమేవేశంలో రాష్ట్రములో పర్యాటక అభివృద్ధిపై పలు తీర్మానాలు చెయ్యటం జరిగిందని ,పర్యాటక రంగం అభివృద్ధి తో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఏపీలో కొత్త టూరిజం పాలసీ, పర్యాటక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి సభ్యులు ధన్యవాదాలు తెలియజేసారని ,సీఎం ఆశయాలు మేరకు పర్యాటక రంగం అభివృధి చేస్తామని ముఖ్యంగా టెంపుల్ సర్క్యూట్స్, బీచ్ కారిడార్ అభివృద్ధి పై పలు నిర్ణయాలు చేస్తిన్నట్టు తెలిపారు ఇక పై హరిత పేరుతో ఉన్న హొటల్స్ కి' పున్నమి'గా మార్చినట్టు తెలిపారు. పర్యాటక రంగం దేశంలో మొదటి స్థానం లో ఉండేలా కృషి చేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ ఎండీ కాటా ఆమ్రపాలి మరియు బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఏసుప్రభు చూపించిన ప్రేమ

## త్యాగం సహనం కలిగి ఉండాలి

### - క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే: ఎన్ఈఆర్




రణస్థలం, డిసెంబర్ 26, మేజర్‌న్యూస్

రణస్థలం మండల కేంద్రంలో ఉన్న డబ్ల్యూఎంఈ చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో అలాగే కమ్మశిగడాం చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎచ్చెర్ల నియో జకవర్గం శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వర రావు (ఎన్ఈఆర్) పాల్గొని క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణతో మానవాళి మనుగడ సాగించినప్పుడే ఈ జన్మకు సార్థకత అని పేర్కొన్నారు. యేసుప్రభు చూపించిన బాటలో నడిచి ప్రేమను పంచుతూ, త్యాగాన్ని అల వర్చుకోవాలని కోరారు. ఆయన వెంట లంక శ్యామలరావు, డిజిఎం ఆనంద రావు, లంక అప్పల నాయుడు, పిన్నింటి బానోజి నాయుడు, కుప్పశెట్టి లక్ష్మణ, దన్నాన మహేష్, ఎంపిటిసి మజ్జి వెంకటరమణ, తిప్పాన బాబురావు ఉన్నారు.

## ఓలా షోరూమ్ - సర్వీస్ సెంటర్ ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్

భారత్‌లో అతిపెద్ద ప్యూర్ ప్లే ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ చిన్న పట్టణాలు, తాలుకాలకు విస్తరిస్తుంది. అందులో భాగంగా బుధవారం పెందుర్తి జంక్షన్లో 'ఓలా షోరూమ్ - సర్వీస్ సెంటర్' ను మాజీ కార్పొరేటర్ శరగడం చిన అప్పల నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌తో పర్యవరణానికి హాని ఉండదన్నారు. ఇప్పుడు అందరూ ఎలక్ట్రిక్ వెహికల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. అతి తక్కువ ధరకు ఎన్నో ఫీచర్లతో లభిస్తున్నాయని తెలిపారు. డిజిటల్ కీ ఉండడం వల్ల దొంగతనాల కు ఆస్కారం ఉండదన్నారు. భవిష్యత్తు ఎలక్ట్రిక్ వాహనాలదేనన్నారు. ఈ సందర్భంగా ఓలా కోస్టల్ సిటీ లీడ్ వాన లోకేశ్వరరావు మాట్లాడుతూ ఓలా నెట్‌వర్క్ దేశవ్యాప్తంగా 4,000 స్టోర్లకు విస్తరించినట్లు తెలిపారు. ఈవీ రంగంలో ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన విస్తరణలలో ఇది ఒకటన్నారు. ఓలా ఎలక్ట్రిక్ ఈ రంగంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుందన్నారు. సర్వీస్ సెంటర్లతో కలిసి 3,200కు పైగా కొత్త స్టోర్లను ప్రారంభించడం ద్వారా టైర్-1, టైర్-2 నగరాలను దాటి భారతదేశం అంతటా దాదాపు ప్రతి పట్టణం, తాలూకా వరకు చొచ్చుకు పోవడానికి వీలుగా పెద్ద ఎత్తున ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తేవడానికి కంపెనీ కట్టుబడి ఉందన్నారు. ఈ విస్తరణతో ఓలా ఎలక్ట్రిక్ తన సేవింగ్‌వాలా స్కూటర్ ప్రచారంలో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చిందని చెప్పారు.

## సొంత గూటికి బయిరెడ్డి దంపతులు

### -టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించి మాజీ మంత్రి పతివాడ



నెల్లిమర్ల, డిసెంబరు 25, మేజర్‌న్యూస్

నెల్లిమర్ల నగరపంచాయతీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి బయిరెడ్డి నాగేశ్వరరావు, లీలావతి సొంతగూటికి చేరారు. నెల్లిమర్ల పట్టణంలో బయిరెడ్డి సూర్యనారాయణ కల్యాణమండపంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామినాయుడు సమక్షంలో వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి నారాయణ స్వామినాయుడు టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బయిరెడ్డితో పాటు మహంతి రాంబాబు, కొక్కిర మల్లేష్, మరికొన్ని కుటుంబాలు టిడిపిలో చేరాయి. బయిరెడ్డి దంపతులు గత సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని వీడి వైసిపిలో చేరారు. మళ్లీ సొంతగూటికి చేరారు. అనంతరం జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ కీర్తిశేషులు బయిరెడ్డి సూర్యనారాయణ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళ్లర్పిం చారు. కార్యక్రమంలో విశాఖ నార్త్ నియోజకవర్గం టిడిపి పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, సీనియర్ నాయకులు పతివాడ తమ్మినాయుడు, కంది చంద్రశేఖరరావు, విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మాజీ జెడ్పీసీ పతివాడ అప్పలనారాయణ, క్లస్టర్ ఇన్చార్జి అట్టాడ శ్రీధర్, కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, నాయకులు ఆల్తి శ్రీనువాసరావు, రెడ్డి వేణు, కలిశెట్టి కన్నంనాయుడు, గురాన చక్రీధర్, పంచాది రవి కిరణ్, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సేఫ్టీ యాప్‌పై మహిళలకు అవగాహన

సీతానగరం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్



మండలంలో మరిపి వలస వద్ద బుధవారం నాడు మహిళా సేఫ్టీ యాప్ పై మహిళలకు ఎస్సై ఎం రాజేష్ ఆదేశాలతో ఏ ఎస్ ఐ లంక శీను ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ లంక శీను మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు బట్టి మహిళలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి మహిళ వారి యొక్క సెల్ ఫోన్ లలో మహిళా సేఫ్టీ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, అత్యవసర సమయంలో ఈ యాప్ ను వినియోగించుకోవచ్చని తెలియజేశారు. అలాగే ప్రతి కుటుంబంలో మహిళలు ఒక బంగారు కుటుంబం వలె తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు మత్తు పదార్థాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సైబర్ నేరాలు మరియు ఫోక్ షో చట్టాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు బారిన పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. మత్తు పదార్థాలు, నాటు సారా ఎక్కడైనా ఎవరి దగ్గరైనా ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జయలక్ష్మి. సుజాత. పద్మ. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుంభ కర్ణ నిద్రలో కూటమి ప్రభుత్వం

### ఒకవైపు క్రిస్మస్.. మరో వైపు వర్షం ఐనా కొనసాగిన దీక్ష

పార్వతీపురం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :



ఒక వైపు క్రిస్మస్, మరో వైపు నిరంతరాయంగా కురుస్తున్న వర్షం లోను గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు దీక్ష కొనసాగించారు. ఉపాధ్యాయులు ఇందిరా కుమారి, దీపరాణి, కామేష్, శివ, శంకర్ రావు, రంగారావు, మురళి, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు రంజిత్ కుమార్ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్ష లో కూర్చున్నారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్టంలో కూటమి ప్రభుత్వం గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల విషయం లో" కుంభ కర్ణ"నిద్ర లో ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు.అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్స్ తీర్చాలని డిమాండ్ చేసారు .ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గెలిచిన కూటమి ప్రభుత్వం ఆ హామీలు నెరవేర్చక పోతే నమ్మక ద్రోహం చేసిన ప్రభుత్వం గా చరిత్రలో నిలిచి పోతుందని అన్నారు.ఇప్పటికైనా నిద్ర వీడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ప్రభత్వ నిర్లక్ష్యం వల్ల గిరిజన విద్య, మిద్య గా మారుతోందని తెలిపారు.

## మృతి హెూంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన హెచ్ సి కృష్ణమూర్తి

పార్వతీపురం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :



క్రిస్టమస్ పండుగ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా, బలిజిపేట పోలీసు స్టేషన్ లో హెూంగార్డ్ గా విధులు నిర్వర్తించిన భూరి నారాయన స్వామి హెచ్.సి 516 ఇటీవలే మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి భూరి శారద కు పార్వతీపురం పట్టణ సిఐ కె. మురళీధర్ , ఎస్ఐ ఎం. గోవింద సమక్షంలో టౌన్ పోలీస్ స్టేషన్లో వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొమిరి. కృష్ణమూర్తి రూ.5000 నగదు మరియు బట్టలు అందజేశారు. అలాగే పార్వతీపురం పట్టణంలోని పలువురు వృద్దులకు, దివ్యాంగులకు , మహిళలకు రగ్గులు , స్టీలు గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అజాతశత్రువు అటల్ బీహారీ వాజ్ పేయి

### గరుగుబిల్లిలో అటల్ బీహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

### మండల బిజెపి అధ్యక్షులు శంకరరావు,అశోక్, సురేష్, తదితరులు

గరుగుబిల్లి, డిసెంబర్ 25 ,మేజర్‌న్యూస్:



భారత రాజకీయాల్లో శిఖర సమానుడు... అజాతశత్రువుగా నిలిచిన అతి కొద్ది మంది నాయ కుల్లో అగ్రగన్యుడు అటల్ బీహారీ వాజ్ పేయి అని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు తుమ్మ గుంట శంకర్రావు (రాము) అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటల్ బిహారి వాజ్ పేయి చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు రాము మాట్లాడుతూ రాజకీయాల్లో అత్యు న్నత విలువలను నెలకొల్పిన ఆదర్శనాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని పేర్కొన్నారు. బిజెపి నాయకులు పెద్దిరెడ్డి అశోక్ మాట్లా డుతూ టెలికం మొదలుకుని హైవే రహదారులు దాకా దేశ ప్రగతి ప్రస్థా నానికి బాటలు పరిచిన అరుదైన దార్శనికుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని తెలిపారు. ఈకార్యక్ర మంలో బిజెపి నాయకులు పెంట సురేష్ కుమార్, కర్రి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు -క్రిస్మస్ సందర్భంగా చర్చిలకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ

గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:





మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను బుధ వారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా మండల పరిధి లోని ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. క్రిస్మస్ సందర్భ ముగా ఆయా గ్రామాల్లోని చర్చిలను ప్రత్యేక విద్యుత్ అలంక రణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మండల పరిధిలోని రావుపల్లి, గరుగుబిల్లి, కొత్తపల్లి, పెదగుడబ, తులసిరామినాయుడు వలస ,గొట్టివలస ,బురదవెంక టాపురం, శివ్వాం, నాగూరు, తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనం గా నిర్వహిం చారు. క్రిస్మస్ సంద ర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలను చేశారు.

## కూచిపూడి కళాకారిణి అపర్ణను అభినందించిన

## కేంద్ర పౌర విమానాయా శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:




సౌత్ ఇండియా ఉమెన్ అచీవర్ అవార్డు గ్రహీత కూచిపూడి కళాకారిణి అపర్ణను కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అభినందించారు. మంగళవారం విశాఖ ఎయిర్పోర్ట్‌లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కూచిపూడి కళాకారుని అపర్ణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ నెల 22 న బెంగుళూరు లో తనకు మరకతమని సౌత్ ఇండియా ఉమెన్ అచివర్ అవార్డు 2024ను ప్రదానం చేసినట్టు మంత్రికి తెలియజేసింది.. భవిష్యత్తు లో మరిన్ని అవార్డులను సొంతం చేసుకోవాలని కూచిపూడి కళాకారుని అపర్ణను అభినందించారు. ఇప్పటికే జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో పలు బహుమతులు అందుకున్న అపర్ణ సుమారు 500 ప్రతిష్టాత్మక వేదికలలో ప్రదర్శన ఇచ్చి సన్మానాలు సత్కారాలు అవార్డులు అందుకుంది.